# అంకితము



( నవంబరు 7, 1977 - డిశంబరు 14, 2005 )

సర్వభూతస్థ మాత్మానం
సర్వభూతాని చాత్మని ।
ఈక్షతే యోగ యుక్తాత్మా
సర్వత్ర సమదర్శనః ।।

నిజమైన యోగమును అనుష్టానము చేసేవారు, వారిని ఎల్ల భూతముల యందును, వారిలో ఎల్ల భూతములను చూడగలిగి, అందరిని సమదృష్టితో చూడగలరు. వారికి తన, పర అనే తేడా లేదు. చేప్పే విషయమును చేతలలో ఆచరించి పలువురకు మార్గదర్శకులు కాగలరు.

ఓ కుమార్తెగా, చెల్లిగా, అక్కగా, గృహిణిగా, ఓ ఉత్తమశ్రేణి విద్యార్థినిగా, స్నేహితురాలిగా, కళాకారిణిగా, సమాజసేవాతత్పరురాలిగా వివిధములైన పాత్రలను కడు సమర్ధవంతంగా నిర్వహించి, కొద్దికాలం పరిచయానికే ఎన్నో ఏళ్ల పరిచయమున్న అనుభూతిని అందరికీ మిగిల్చి, తన తీపి గురుతుగా తనయుని (సాకేత్‌ని) అందించి, భగవత్ సాన్నిధ్యాన్ని చేరిన 'ప్రియంవద జ్యోశ్యుల'ను స్మరించుకుంటూ, ఈ సంచికను ఆమెకు అంకితం చేస్తున్నాము.

ఆమె లేని తీరని లోటును, మరువలేని జ్ఞాపకాలను తలచుకొని మనసుకు గాయమైన ఆమె బంధు, మిత్ర, పరివారములోని అందరు త్వరగా కోలుకోవాలని, ఆమెకు చిరకాల శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ

సంఘమిత్ర కార్యవర్గం.